
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



వికారాబాద్ - మేడ్చల్

జిల్లాల వార్తలు

5

బుధవారం 6 నవంబరు 2024



షార్ట్ సర్క్యూట్‌తో డ్రోన్ దగ్ధం

తాండూరు, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : తాండూరు పట్టణంలో మాస్టర్ ప్లాన్ సర్వేలో భాగంగా డ్రోన్‌పైకి ఎగిరి కిందకి వస్తున్న క్రమంలో హైటెన్షన్ విద్యుత్ వైర్లకు తగిలి షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయింది. అమృత్ 2.0 కింద తాండూరు మున్సిపల్ పరిధిలో మాస్టర్ ప్లాన్ సర్వే నిర్వహిస్తున్న విషయం విదితమే. సర్వే ఆఫ్ ఇండియా బృందం ఈనెల 1వ తేదీ నుంచి తాండూరు మున్సిపల్ పరిధిలో డ్రోన్ ద్వారా సర్వేను నిర్వహిస్తున్నారు. మంగళవారంతో డ్రోన్ సర్వే పూర్తి కావాల్సి ఉంది. తాండూరు సమీపంలో బషీర్‌మియా తండా వద్ద సర్వే ఆఫ్ ఇండియా బృందం డ్రోన్‌ను పైకి ఎగిరించగా సాంకేతిక లోపంతో కిందికి వస్తున్న క్రమంలో హైటెన్షన్ వైర్ల మధ్య చిక్కుకు పోయి కాలిబూడిదైంది. డ్రోన్ అగ్నికీలలు వరి పొలాల మధ్య పడిపోగా మంటలు అంటుకున్నాయి. స్థానికులు అప్రమత్తమై మంటలను ఆర్పేశారు. కాలిపోయిన డ్రోన్ విలువ సుమారు రూ. 25 లక్షల మేరకు ఉంటుందని సర్వే అధికారుల పేర్కొన్నారు.



కీసరగుట్టలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

భక్తి పారవశ్యం

వికారాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో కార్తీక పూజలతో పాటు, మంగళవారం నాగుల చవితి సందర్భంగా ప్రజలు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఈ వేడుకలల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు పుట్టలో పాలు పోసి తమ కుటుంబాలను చల్లగా చూడాలని నాగదేవతను వేడుకున్నారు. అలాగే కార్తీక మాసం సందర్భంగా కీసరగుట్టలో శ్రీ రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వామ భాగంలోని నాగదేవత ఆలయంలో నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపారాయణుడు సత్యనారాయణ శర్మ నాగులచవితి విశిష్టతను తెలియజేశారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకొని, నాగదేవతకు పూజలు నిర్వహించి కార్తీకదీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

- కీసర, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి)



కీసరగుట్టలోని నాగదేవత ఆలయం భక్తుల పూజలు



పరిశోధనల్లో మేటి!

కొత్త వంగడాలపై ముమ్మరంగా రీసెర్చ్

- కంది, కుసుమ, జొన్న విత్తనాలపై విస్తృతంగా పరిశోధనలు
- తక్కువ పెట్టుబడి, ఎక్కువ దిగుబడే లక్ష్యం
- 35 ఏళ్లుగా జొన్న వంగడాలపై పరిశోధన
- రీసెర్చ్‌లకు నిలయం తాండూరు పరిశోధన కేంద్రం

తాండూరు - కొడంగల్ రోడ్డు మార్గంలో కాగ్నా నది ఒడ్డున ఉన్న తాండూరు వ్యవసాయ రంగ పరిశోధన కేంద్రం పరిశోధనల్లో దూసుకుపోతోంది. శాస్త్రవేత్తలు కొత్త వంగడాలను ఆవిష్కరించడంలో ఇతర పరిశోధన కేంద్రాలతో పోటీ పడుతున్నారు. ప్రతీ యేడాది ఏదో ఒక రకమైన నూతన వంగడాలను తయారు చేస్తున్నారు. ఇక్కడ 35 ఏళ్లుగా కంది, జొన్న, కుసుమ పంటలపై విస్తృతంగా పరిశోధనలు జరుగుతున్నాయి. జాతీయ స్థాయిలో జరిగే పరిశోధనల్లోనూ ఈ సెంటర్ శాస్త్రవేత్తలు తీవ్రంగా పోటీ పడుతున్నారు.

- వివరాలు 7వ పేజీలో..




తాండూరు వ్యవసాయ పరిశోధన క్షేత్రంలో జొన్న సాగు

సర్వేకు సిద్ధం

నేటి నుంచి సమగ్ర కుటుంబ సర్వే

- మేడ్చల్ జిల్లాలో 2,728 మంది ఎన్యూమరేటర్లు, 279 మంది సూపర్‌వైజర్లు
- సర్వేకు గుర్తించిన గృహాలు 4,09,200
- వికారాబాద్ జిల్లాలో 2,024 మందిఎన్యూమరేటర్లు, 208 మంది సూపర్‌వైజర్లు
- ఒక్కో ఎన్యూమరేటర్‌కు 140 నుంచి 160 ఇళ్లు కేటాయింపు
- జిల్లాస్థాయిలో మానిటరింగ్ కోర్ కమిటీ ఏర్పాటు
- తాండూరు, వికారాబాద్‌లో ఎన్యూమరేటర్ల కొరత?



ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలు నమోదు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే బుధవారం నుంచి వికారాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించి ఆయా జిల్లాల అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఈ సర్వేలో ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యులకు సంబంధించిన సమగ్ర సమాచారం సేకరించనున్నారు.

వికారాబాద్/మేడ్చల్ ప్రతినిధి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : వికారాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. 2011 జనాభా గణన ప్రకారం అధికారులు ఇప్పటికే సర్వే నిర్వహణకు సంబంధించిన కార్యాచరణ సిద్ధం చేశారు. ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలు నమోదు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే బుధవారం నుంచి జిల్లాల్లో ప్రారంభం

- మిగతా 8వ పేజీలో..



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- ప్రతీ ఇంటికి స్టిక్కర్ అంటించాలి
- రైతులకు ఇబ్బందులు కల్గించొద్దు
- పీహెచ్‌సీల్లో మౌలిక వసతులు కల్పించాలి
- జూమ్ సమావేశంలో కలెక్టర్ ప్రతీక్ జైన్

నిరసన

ఉపాధ్యాయుల ధర్మాగ్రహ దీక్ష



దీక్షలో పాల్గొన్న తపస్ నేతలు

మేడ్చల్ ప్రతినిధి, నవంబరు 5(ఆంధ్రజ్యోతి) : పెండింగ్ డీఏలు, పీఆర్‌సీ, పెండింగ్ బిల్లులపై తక్షణ పరిష్కారం కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయులు ధర్మాగ్రహ దీక్ష చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యదర్శి గడప నవీన్, జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, ప్రధానకార్యదర్శి రాజ్‌కుమార్, కోశాధికారి రమాదేవి, సురేందర్, గోపాల్, రమేష్ రాథోడ్, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపిక

జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు రామ్‌చరణ్ ఎంపిక



రామ్‌చరణ్‌కు లగేజీ బ్యాగును అందజేస్తున్న నాయకులు

శామీర్‌పేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలకు శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామానికి చెందిన క్రీడాకారుడు దుద్దడి రామ్‌చరణ్ ఎంపికయ్యాడు. రామ్‌చరణ్ బొల్లారంలోని త్రిశూల్‌పార్క్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని బిజునూరులో ఈనెల 8 నుంచి 11వ తేదీ వరకు జరగనున్న త్రో బాల్ పోటీ పాల్గొననున్నా రు. ఈక్రమంలో నేడు రామ్‌చరణ్ అలియాబాద్ నుంచి బయలుదేరి యూపీకి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా మంగళవారం రామ్‌చరణ్‌ను బీఆర్ఎస్ నాయకుడు జగదీశ్‌గౌడ్, కట్ట భాస్కర్, చిట్టిల నర్సింహ్మలు సన్మానించారు. లగేజ్ బ్యాగుతో పాటు ఆర్థిక సాయాన్ని అందజేశారు.

అందని ద్రాక్షలా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

- లాటరీతో సరిపెట్టిన అధికారులు
- మరోసారి లబ్ధిదారుల ఎంపికకు రంగం సిద్ధం?



కిష్టాపూర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు

మేడ్చల్‌టౌన్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): నిరుపేదల సొంతింటి కల సాకారానికి ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్‌లపై లబ్ధిదారులు క్రమంగా ఆశలు వదులుకుంటున్నారు. హంగు, ఆర్భాటాలతో చేపట్టిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియంతా ఉత్తదేనని అనుకుంటున్నారు. ఇళ్ల కోసం మేడ్చల్ మండలంలో వేలాది మంది దరఖాస్తు చేసుకున్నారు. పరిశీలించిన అధికారులు 665 మందిని అర్హులుగా గుర్తించారు. మేడ్చల్ పరిధి కిష్టాపూర్‌లో కేవలం 80 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించడంతో అధికారులు 2023 మే 27న లాటరీ తీసి 665 మందిలో 80 మందిని ఎంపిక చేశారు. వారిలో ఎస్సీలు 13 మంది, మైనారిటీలు 10 మంది, ఎస్టీలు 5 మంది, పీడబ్ల్యూడీ కేటగిరిలో నలుగురిని, 48 మంది ఇతరు సామాజిక వర్గాల నుంచి ఎంపిక చేశారు. అయితే ఎంపిక చేసి 17 నెలలవుతున్నా ఇప్పటి వరకు ఇళ్లు మాత్రం కేటాయించలేదు. తమకు కేటాయించిన ఫ్లాట్‌ల నంబర్లు చెబితే గృహప్రవేశం చేస్తామని పేదలు మున్సిపల్, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ మొరపెట్టుకుంటున్నారు.


ఎంపిక విధానంపై పునరాలోచన

ఎంపిక చేసిన 80 మందిలో కొందరు అనర్హులున్నారని అధికారులకు ఫిర్యాదులు రావడంతో విచారణ చేపి 37 మందిని అనర్హులుగా గర్తించారు. దీంతో ఇళ్ల కేటాయింపును తాత్కాలికంగా వాయిదా వేశారు. హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతల నేపథ్యంలో మూసీ నిర్వాసితులకు మేడ్చల్‌లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయించే అవకాశం ఉందనే ప్రచారం సైతం సాగుతోంది. ప్రస్తుతం ప్రభుత్వం ఇందిరమ్మ పథకాన్ని ప్రారంభించనున్నందున కొత్త విధానంలో లబ్ధిదారుల ఎంపిక చేస్తారని కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్నారు.



లాటరీ తీసి లబ్ధిదారులను ఎంపిక చేస్తున్న అధికారులు (ఫైల్)

ఇళ్ల కేటాయింపు ఉన్నతాధికారుల చేతుల్లోనే ఉంది



కిష్టాపూర్‌లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు వ్యవహారం ఉన్నతాధికారుల చేతుల్లోనే ఉంది. అనర్హులను ఎంపిక చేశారని కలెక్టర్‌కు ఫిర్యాదులు రాగా క్షేత్రస్థాయిలో విచారణ చేసి 37మంది అనర్హులను గుర్తించి రిపోర్ట్‌ను కలెక్టరేట్‌కు పంపాం. పాత లబ్ధిదారులకు ఇళ్లు ఇస్తారా? లేక మరోసారి కొత్త వారిని ఎంపిక చేస్తారా? అనే విషయం అధికారులు చూసుకుంటారు. వారి ఆదేశాలు మేం పాటిస్తాం.

- శైలజ, తహసీల్దార్, మేడ్చల్



8

పంచాయతీలకు పోటీ

కేంద్ర పథకాల అమలుపై ఉత్తమ పురస్కారాలు

2025 జనవరి 26న ఢిల్లీలో ప్రదానం



7

ముదిరాజ్‌లు ఆర్థికంగా ఎదగాలి

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి

కాకరవాణి ప్రాజెక్టులో చేపపిల్లల విడుదల



8

అభివృద్ధి పనుల నివేదికలు తయారు

పంచాయతీ రాజ్ ఏఈ సురేందర్‌రెడ్డి

బొంరాస్‌పేట్‌లో కాల్వల నిర్మాణానికి పరిశీలన

సరిహద్దుపై అధికారుల చర్చలు



తహసీల్దార్‌తో చర్చిస్తున్న అటవీశాఖ అధికారులు

బషీరాబాద్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ-కర్ణాటక అటవీభూముల సరిహద్దు అంశంపై బషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు మంగళవారం చర్చలు జరిపారు. తాండూరు ఫారెస్ట్ రేంజ్ అధికారిణి శ్రీదేవిసరస్వతి, సెక్షన్ అధికారులు హిర్యానాయక్, స్నేహశ్రీ, బీట్ అధికారి మల్లప్ప తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు. నాలుగు రోజుల కిందట రెవెన్యూ, అటవీశాఖ అధికారులు మండలంలోని మైల్వార్ రిజర్వు ఫారెస్టులో సరిహద్దుల గుర్తింపునకు జాయింట్ సర్వే చేపట్టి హద్దులను గుర్తించిన విషయం తెలిసిందే. ఈక్రమంలో అటవీశాఖ అధికారులు తహసీల్దార్ వై.వెంకటేష్, ఆర్ఐ నాగార్జునరెడ్డి, సర్వేయర్ రవి, ప్రభుకుమార్‌లతో ప్రత్యేక సమావేశమై రెవెన్యూ, అటవీ భూముల విషయంపై మరోమారు సుదీర్ఘ చర్చలు జరిపారు. అటవీ భూముల కబ్జాలపై లెక్కలు వేశారు. రెవెన్యూ, అటవీశాఖ అధికారులు వేర్వేరు, జాయింట్‌గా చేపట్టినందున సర్వే రిపోర్టులను పరిశీలిస్తూ ఏ మేరకు మన ప్రాంత అటవీ భూముల్లోకి అక్కడి రైతులు కబ్జా చేశారనేది ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. దాదాపు 650 ఎకరాలకు పైగా కర్ణాటక రైతులు తెలంగాణ అటవీ భూముల్లోకి వచ్చి కబ్జా చేసినట్లు ఇటీవల రెవెన్యూ సర్వేలో తేలగా ఇప్పటికే అధికారులు లెక్కలు వెల్లడించారు. మన ప్రాంత సరిహద్దుల అంశం కొలిక్కి వచ్చినందున ఫైనల్ రిపోర్టును తయారుచేసి ఒకటి, రెండు రోజుల్లో కలెక్టర్‌కు నివేదిస్తామని అధికారులు పేర్కొన్నారు.

ట్రిబుల్ ఆర్ పనులు వేగవంతం



కొడంగల్‌లో సర్వేకోసం ప్రత్యేక హెలికాప్టర్

కొడంగల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) పనులు వేగవంతం కానున్నాయి. లైడర్ సర్వే కోసం వినియోగించే ప్రత్యేక హెలికాప్టర్ మంగళవారం కొడంగల్ పట్టణ శివారులోని తాండూర్ రోడ్డులో గల హెలిప్యాడ్ దగ్గరికి చేరుకుంది. రీజినల్ రింగ్ రోడ్డుకు సమాంతరంగా (పారలాల్‌గా) నిర్మించే రీజినల్ రింగ్ రైల్ ప్రాజెక్టు సర్వే కోసం హెలికాప్టర్‌ను వినియోగించనున్నారు. కొడంగల్ కేంద్రంగా మూడు రోజుల పాటు సర్వే నిర్వహించనున్నట్లు ఆర్‌వీ అసోసియేట్స్ ఏజెన్సీ ప్రతినిధులు తెలిపారు. దాదాపు 564 కిలో మీటర్ల పరిధిలో రీజినల్ రింగ్ రైల్ ప్రాజెక్టు రూపుదిద్దుకోనుంది. వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట్, గజ్వేల్, భువనగిరి, యాదాద్రి, చిట్యాల, నారాయణపూర్, షాద్‌నగర్, షాబాద్‌ను కలుపుతూ ఈ ప్రాజెక్టు ఉంటుందని సమాచారం.

ఆలయ అభివృద్ధికి కృషి

తలకొండపల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : రాంపూర్ వేంకటేశ్వరాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆలయ కమిటీ వైస్ చైర్మన్ కాకి అమృత అన్నారు. మంగళవారం వైస్ చైర్మన్‌గా ఎన్నికైన అమృతకు ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఆలయ ఆవరణలో జిల్లా అధ్యక్షుడు జినుకుంట్ల భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పుల నర్సింహ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అ మృతను పూలమాలలు, శాలువలతో సత్కరించి అభినందించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కాకి వినోద్, రాంపూర్ గ్రామం మాజీ సర్పంచ్ శ్యామ్‌సుందర్ రెడ్డి, నాయకులు కాకి కృష్ణ, ఆలయ పూజారి నర్సింహులయ్య, శ్రీనివాస్ చారి తదితరులున్నారు.

పరిశోధనల్లో మేటి!

- కొత్త వంగడాలపై ముమ్మర పరిశోధన
- కంది, కుసుమ, జొన్న, వంగడాలపై రీసెర్చ్
- తక్కువ పెట్టుబడి, ఎక్కువ దిగుబడే లక్ష్యం
- 35 ఏళ్లుగా జొన్న వంగడాలపై పరిశోధన
- తాండూరు వ్యవసాయ పరిశోధన కేంద్రంలో పరిశోధనలు


కుసుమ పంట


కంది పంట

తాండూరు, నవంబరు 5(ఆంధ్రజ్యోతి) : తాండూరు వ్యవసాయ రంగ పరిశోధన కేంద్రంలో ఆర్‌జీ-1 తెల్లరకం కందులు , టీడీఆర్ - జీ4 హన్నరకం కంది, టీడీఆర్ -జీ 59 తెల్ల కంది రకాలపై పరిశోధనలు జరిపారు. ఈ రకాలు ఎండు, గొడ్డు తెగులును తట్టుకుంటాయి. ఈ రకాలు సాధారణ వంగడాల ఆరు నెలల కాలం కంటే ముందుగానే 170 రోజుల లోపు పంట చేతికి వస్తుంది. పెట్టుబడి తక్కువ, దిగుబడి సాధారణ రకాల కంటే అధికంగా వస్తుంది. టీడీఆర్ - జీ59 రకం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. జాతీయ స్థాయిలో ఈ రకాన్ని అన్ని పరిశోధన కేంద్రాలలో విడుదల చేశారు. 2019 సంవత్సరంలో కంది పంట సాగుపై పరిశోధన జరిగింది. రేగడి భూములకు దీటుగా చిలుక భూముల్లో దిగుబడి అధికంగా ఇచ్చే రకాలపై పరిశోధనలు జరిపారు. అనువైన రకాలను గుర్తించే పరిశోధనలు జరిపారు. పూర్తి స్థాయిలో పరిశోధనలు జరిగాక వచ్చే ఏడాదిలో ఈ కొత్త రకం వంగడం విడుదల చేసే అవకాశం ఉంది.

160 రోజుల్లోనే జొన్న పంట చేతికి

ఈ పరిశోధన కేంద్రంలో 1989 నుంచి ఇప్పటి వరకు జొన్న పంటపై దాదాపు 35 ఏళ్ల పరిశోధన జరిపారు. ఎస్‌జీటీ-55 రకాన్ని 2003లో ఈ పరిశోధన కేంద్రం విడుదల చేసింది. ఎకరాకు సాధారణ జొన్న పంట 7- 8 క్వింటాళ్ల దిగుబడి వస్తుండగా ఈ రకంతో దిగుబడి పెరగనుంది. అలాగే ఏసీపీటీ 68 రకం వంగడంతో ఎకరాకు 12 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ఎస్‌పీటీ- 56వ రకం 10 - 12 క్వింటాళ్ల దిగుబడితో పాటు మొగ్గ తొలుచు, కాండం తొలుచు పురుగును తట్టుకుంటుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ప్రస్తుతం 20-24 టీడీఆర్ -272 జొన్న రకం తెగుళ్లను తట్టుకొని 160 రోజుల్లో కోతకు వచ్చే రకాన్ని కనుగున్నారు.

కుసుమలో ముత్యాల రకం వంగడాలు

ఈ పరిశోధన కేంద్రంలో కుసుమ రకం వంగడాల సృష్టీకరణపై సైతం అనేక పరిశోధనలు జరిపారు. ఈ విషయంలో ఇతర పరిశోధన కేంద్రాలతో ఇక్కడి శాస్త్రవేత్తలు పోటీ పడ్డారు. 1990లో మంజీర సాగర్ ముత్యాల రకం, పీఎస్‌టీ-1 రకం కుసుమ వంగడాలను విడుదల చేశారు. కుసుమపై జాతీయ స్థాయిలో 15 పరిశోధన కేంద్రాలలో పరిశోధనలు జరుగుతుండగా దిగుబడి ఏ విధంగా పెంచాలి? పెట్టుబడి ఎలా తగ్గించాలి? అనే కుసుమపై ఈ కేంద్రంలో పరిశోధనలు జరుగుతున్నాయి. కుసుమ నూనె ప్రస్తుతం 28 నుంచి 30శాతం వస్తుంది. దాన్ని 30 శాతం పెంచే విధంగా పరిశోధనలు కొనసాగుతున్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. మూడేళ్లుగా కుసుమ వంగడాలపై పరిశోధనలు జరుగుతుండగా టీఎస్ఎఫ్ రకం మూడు వంగడాలపై తాండూరు కేంద్రంలో పరిశోధన చేస్తున్నండగా రెండు వంగడాలపై జాతీయ స్థాయిలో ముందంజలో ఉన్నాయి. వచ్చే ఏడాది ఈ వంగడాలు అన్ని ఆమోదం పొందిన తర్వాత రైతులకు అందించనున్నారు.

రైతులకు ఉపయోగపడేలా..



ఈ కేంద్రంలో మన ప్రాంతంతో పాటు ఇతర ప్రాంతాల రైతులకు వంగడాలు ఉపయోగపడేలా పరిశోధనలు చేస్తున్నాం. ఇక్కడ కంది పంటతో పాటు కుసుమ, జొన్న వంగడాల్లో పెట్టుబడి తక్కువ.. దిగుబడి ఎక్కువ వచ్చేలా పరిశోధనలు జరుగుతున్నాయి. అన్ని రకాల ఎండు తెగుళ్ల తట్టుకునే విధంగా వంగడాలను మార్కెట్‌లోకి తెచ్చాం. పరిశోధన కేంద్రంలో నిరంతరం శాస్త్రవేత్తల బృందం పరిశోధనలు చేస్తుంది. వచ్చే యేడాది కుసుమ వంగడాలు కొత్తవి విడుదల చేసే అవకాశముంది.

- డాక్టర్ సుధారాణి, పరిశోధన స్థానం హెడ్,సీనియర్‌శాస్త్రవేత్త

పదేళ్లుగా కొనసాగుతున్న పరిశోధన



పదేళ్లుగా ఎండు తెగుళ్లను తట్టుకొని 160 రోజుల్లో వచ్చే దిగుబడి రకం టీడీఆర్‌జీ - 272 రకం కంది వంగడాలపై పరిశోధన చేస్తున్నాం. వచ్చే ఏడాది లోగా విడుదల చేస్తాం. టీఎస్ఎఫ్ కుసుమ రకం -446, 447 రకాలపై 2015 నుంచి పరిశోధనలు చేస్తున్నాం. ఎండు తెగుళ్ల తట్టుకోవడంతో పాటు ఎకరాకు 8 క్వింటాళ్ల దిగుబడి వచ్చే విధంగా పరిశోధనలు జరుగుతున్నాయి.

- రాజేశ్వర్‌రెడ్డి, సీనియర్ శాస్త్రవేత్త

రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం



మర్పల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని మర్పల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ మహేందర్‌రెడ్డి అన్నారు. మర్పల్లి మార్కెట్ యార్డులో మంగళవారం పశువుల సంతను ప్రారంభించారు. కరోనాకు ముందు మర్పల్లి మార్కెట్‌లో పశువుల సంత కొనసాగేదని, రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తిరిగి సంతను ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం మర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేశ్ ఆధ్వర్యంలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మల్లేశ్‌యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాములుయాదవ్, కృష్ణారెడ్డి, రవీందర్, ఫసీయోద్దీన్, రాచన్న, గణేశ్, సర్వేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

శామీర్‌పేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి యూనియన్లను పునరుద్ధరించాలని ఆర్టీసీ మేడ్చల్ జిల్లా జేఏసీ కన్వీనర్ గోపు శ్రీనివాస్, ఆర్టీసీ టీఎంయూ రాష్ట్ర కార్యదర్శి బీడీ రావులు అన్నారు. ఆర్టీసీ జేఏసీ పిలుపు మేరకు మంగళవారం మేడ్చల్ జిల్లా అంతాయిపల్లిలోని కలెక్టరేట్‌కు వెళ్లి అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని కలసి ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సమస్యలను తీర్చాలని వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ టీఎంయూ రాష్ట్ర నాయకులు లక్ష్మయ్య, రమేశ్, నిరంజన్, నాగమణి, భాగ్యలక్ష్మి, వినోద తదితరులు పాల్గొన్నారు.

నాలుగు డీఏలు, పీఆర్సీని అమలు చేయాలి


మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి

వికారాబాద్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఎలక్షన్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను, పీఆర్సీ నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని తపస్ రాష్ట్ర కోశాధికారి జిల్లా ఇన్‌చార్జి కరణం లక్ష్మీకాంత్‌రావు డిమాండ్ చేశారు. వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట తపస్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి నేతృత్వంలో మంగళవారం ధర్మాగ్రహ దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాదవరెడ్డి, డాక్టర్ రాజశేఖర్‌లు హాజరైన సంఘీభావం తెలిపారు. మాదవరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించి పెండింగ్ డీఏ, పీఆర్‌సీలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. తపస్ జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి మాట్లాడుతూ.. 317 జీవో బాధిత ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలన్నారు. లేదంటే నవంబరు 23న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద పెద్దఎత్తున ధర్నా నిర్వహి స్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు రాములు, జాక వెంకటేశం, కమాల్‌రెడ్డి, ఆనందం, బుచ్చిలింగం, బకారం మల్లయ్య, కృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకటేశం, రమాదేవి, శ్రీలత పాల్గొన్నారు.

పులి కాదు.. హైనా



బొంరాస్‌పేట్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తూర్ గ్రామ పరిధిలోని పొలాల్లో పులి కనిపించిందంటూ రైతులు మంగళవారం భయాందోళనకు గురయ్యారు. వేరుశనగ పంటకు నీరు పెట్టేందుకు వెళ్లిన రైతులు హైనాను చూసి భయపడి పులి అంటూ గ్రామంలోకి పరుగులు తీశారు. సమాచారం అందుకున్న ఫారెస్టు బీట్ అధికారి ఆనంద్ రైతులతో కలిసి పంట పొలాల్లో పాదముద్రలను పరిశీలించారు. ఈ మేరకు పొలాల్లో సంచరిస్తున్నది పులి కాదని.. అవి హైనా పాద ముద్రలు అని తేల్చారు. రైతులు ఎవరూ భయాందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు.

ఇనాం భూమి దళితులకే చెందాలి


నేదునూర్‌లో మాట్లాడుతున్న యాదయ్య

కందుకూరు, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): నేదునూరు గ్రామ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 154లోని ఎకరం 35 గుంటల భూమి దళితులకే చెందాలని, రెవెన్యూ అధికారులు వాస్తవాలు తెలుసుకోకుండా ఇతరులకు ఎలా రికార్డులు మార్చారని, దళితులకు అన్యాయం జరిగితే ఆందోళన చేపడతామని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు పి.యాదయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన గ్రామంలో భూమిని పరిశీలించి బాధిత రైతులతో పాటు గ్రామస్తులనుద్దేశించి మాట్లాడారు. రాత్రివేళ రోడ్డుకు అడ్డంగా పాటక్ వేయడంలో అర్థమేంటని ప్రశ్నించారు. వందల ఎకరాలున్న బడా భూస్వాములు దళితుల భూములు ఆక్రమించుకుంటున్నా అధికారులు ఏం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దళితులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించినా అధికారులు, భూస్వాములు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. సీపీఎం నాయకులు బుడ్డీరావు, యాదయ్య, రాములు, జంగయ్య, రాజయ్య చెన్నయ్య తదితరులున్నారు.

నేరాల అదుపునకు కృషి చేయాలి



కందుకూరు, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాలు, బాల్యవివాహాల నిర్మూలన, సైబర్ నేరాల నివారణకు ప్రతీఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని సీఐ సీతారామ్ తెలిపారు. మంగళవారం మండలంలోని పులిమామిడి ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో చిన్న, పెద్ద అనే తారతమ్యం లేకుండా మాదక ద్రవ్యాలను అమ్ముతున్నట్లు సమాచారం ఉందన్నారు. అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు ఫోన్ చేయాలని బాల్యవివాహాలు చట్టపరంగా నేరమని సూచించారు. ఎస్సై సైదులు, తదితరులు పాల్గొన్నారు.


విగ్రహాలను పరిశీలిస్తున్న పోలీసులు


ఆలయం వద్ద హిందూ సంఘాల నేతల ఆందోళన

నవగ్రహ విగ్రహాల ధ్వంసం

- శంషాబాద్ హనుమాన్ ఆలయంలో ఘటన
- గుర్తు తెలియని వ్యక్తుల దుశ్చర్య
- హిందూ సంఘాలు, బీజేపీ నాయకుల ఆందోళన
- పోలీసుల అదుపులో అనుమానితుడు

శంషాబాద్ రూరల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా శంషాబాద్, ఎయిర్‌పోర్టు కాలనీలోని హనుమాన్ ఆలయంలో ఉన్న నవగ్రహాల విగ్రహాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. సోమవారం అర్ధరాత్రి ఈ ఘటన జరిగింది. మంగళవారం ఉదయం ఆలయానికి వచ్చిన పూజారి కింద పడి ఉన్న విగ్రహాలను గమనించి స్థానిక కౌన్సిలర్ అమృతా రెడ్డికి సమాచారం ఇచ్చారు. అమృతారెడ్డి ద్వారా విషయం తెలిసి సిబ్బందితో ఘటనా స్థలికి చేరుకున్న ఏసీపీ కేఎస్ రావు ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఇంతలో విషయం తెలుసుకున్న బీజేపీ, హిందూ సంఘాల నేతలు ఆలయం వద్ద ఆందోళనకు దిగారు. అయితే, ప్రత్యేక బలగాల సాయంతో ఆందోళనకారులను అడ్డుకున్న డీసీపీ రాజేష్.. ఆలయ పరిసరాల్లో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేయించారు. అలాగే క్లూస్ టీమ్‌తో ఆధారాలు సేకరించారు. కాగా, విగ్రహాలు ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. నిందితులు ఎవరైనా సరే విడిచిపెట్టేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ రాజేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాగా, విగ్రహాల ధ్వంసానికి సంబంధించి స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కొద్ది రోజులుగా ఎయిర్‌పోర్ట్ కాలనీలో సంచరిస్తున్న బిహార్‌కు చెందిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని డీసీపీ తెలిపారు. సదరు వ్యక్తికి మతిస్థిమితం లేదని స్థానికులు చెప్పారని, విచారణ చేస్తున్నామని వివరించారు.

నేడు శంషాబాద్ బంద్

శంషాబాద్: శంషాబాద్ బంద్ నిర్వహించాలని విశ్వహిందూ పరిషత్ నిర్ణయించింది. శంషాబాద్‌లోని ఎయిర్‌పోర్టు నిర్వాసితుల కాలనీలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలోని నవగ్రహాలను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. దీనిని నిరసిస్తూ బుధవారం శంషాబాద్ బంద్‌కు ఆ సంఘం పిలుపునిచ్చింది. వ్యాపారులు, విద్యా సంస్థలు, అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని వీహెచ్‌పీ విజ్ఞప్తి చేసింది.

ముదిరాజ్‌లు ఆర్థికంగా ఎదగాలి


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తిరుపతిరెడ్డి

బొంరాస్‌పేట్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ముదిరాజ్‌లు ఆర్థికంగా ఎదగాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని ఏర్పుమళ్ల కాకరవాణి ప్రాజెక్టులో మంగళవారం మొదటి విడత చేప పిల్లలను పంపిణీ చేశారు. గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తిరుపతిరెడ్డి చేతుల మీదుగా మత్స్యశాఖ తరఫున చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి విడతగా 14 చెరువుల్లో 13 లక్షల చేప పిల్లలను జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. బీసీ కులగణనకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజేశ్‌రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ జయకృష్ణ, ఏఎంసీ ఛైర్మన్ అంబయ్యగౌడ్, మత్స్య సహకార సంఘం నాయకులు నర్సింహులుగౌడ్, రాంచంద్రారెడ్డి, నర్సింహులు నాయుడు, మెరుగు వెంకటయ్య, అంజిల్‌రెడ్డి, వెంకట్రాములుగౌడ్, ఆకుల రాములు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

దౌల్తాబాద్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకుని మద్దతు ధర పొందాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రైతుల శ్రేయస్సే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ గాయత్రి, వ్యవసాయ అధికారిణి లావణ్య, అంబయ్యగౌడ్, విజయ్‌కుమార్, ప్రమోద్‌రావు, ప్రశాంత్, వీరన్న, మల్లేశ్ పాల్గొన్నారు.

రైతు బజార్‌ను అందుబాటులోకి తెస్తాం



చేవెళ్ల, నవంబరు 5(ఆంధ్రజ్యోతి) : రైతుబజార్‌ను తొందరలోనే ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకువస్తామని చేవెళ్ల మార్కెట్ కమిటీ ఛైర్మన్ పెంటయ్యగౌడ్ స్పష్టం చేశారు. ఈనెల 4న 'ఆంధ్రజ్యోతి'లో ప్రారంభించి వదిలేశారు అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం, అధికారులు స్పందించారు. ఈమేరకు మంగళవారం పెంటయ్య, వైస్ ఛైర్మన్ రాములు, డైరెక్టర్లు మల్లేష్, నరేందర్ తదితరులు స్వయంగా దగ్గరుండి జేసీబీ, డోజర్లతో రైతు బజార్ లోపల, బయట పేరుకుపోయిన వ్యర్థాలను, పిచ్చిమొక్కలను పూర్తిగా తొలగించి శుభ్రం చేయించారు. ఛైర్మన్ మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి దినపత్రికలో వచ్చిన కథనం మార్కెట్ పాలకవర్గాన్ని, అధికారులను స్పందింపజేసిందన్నారు. మార్కెట్ అభివృద్ధికి తమవంతు కృషిచేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు, నాయకులు, మార్కెట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'మహాసభ'ను విజయవంతం చేయాలి



శంషాబాద్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 17న శంషాబాద్‌లో నిర్వహించే సెకండ్ ఏఎన్ఎంల రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు అన్నారు. ఈమేరకు మహాసభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శంషాబాద్‌లోని ఎలైట్ హోటల్‌లో మంగళవారం సాయంత్రం ఆవిష్కరించారు. పర్వతాలు మాట్లాడుతూ సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రామస్వామి, వి. సత్యనారాయణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కులగణనతో సామాజిక న్యాయం


మాట్లాడుతున్న పామెన భీంభరత్

మొయినాబాద్ రూరల్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణనతో బీసీల చిరకాల ఆకాంక్ష నేరవేరుతుందని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అజీజ్‌నగర్‌లోని ఆయన ఇంట్లో విలేకరులతో మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చరిత్రాత్మకమని అన్నారు. రాజకీయంగా, సామాజికంగా వెనుకబడిన కులాలకు మేలు జరుగుతుందన్నారు. కులగణనకు ప్రజలందరూ సహకరించాలని సూచించారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేసి తీరుతుందని, ప్రతి పక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని, ప్రజలు ఆందోళన చెందొద్దన్నారు. కాంగ్రెస్ హిమాయత్ నగర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బుర్రకాయల రమేష్, పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కులమతాలకు అతీతంగా ఉత్సవాలు జరపాలి


సదర్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ టౌన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కుల మతాలకు అతీతంగా గ్రామాల్లో సదర్ వేడుకలు జరపాలని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో యాదవ సంఘం వారు నిర్వహించిన సదర్ వేడుకల్లో సోమవారం రాత్రి ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby informing that **Smt.Vadla Sunitha W/o Srinivas** R/o Dadapur, Doma, Vikarabad Dist. My Client M/s SHRIRAM FINANCE LTD. Tandur Branch. Vikarabad Dist. With a Requesting to advance of Loan by mortgaging her Property.

PART- I DESCRIPTION AND LOCATION OF THE PROPERTY.

All that the Plot No.32 & 33 in Sy No.337 in, Admeasuring 160. sq. yds & Admeasuring 227.5. sq. yds Total Admeasuring 387.5 sq. yds, Situated at Dadapur Village, Doma Mandal, Vikarabad Dist. And Bounded; **North:** Land of B.Ramaiah, **South:** Plot No.33 Part, **East:** 12 Feets Road, **West:** 12 Feets Road. My client if any person. /Institution if having objections claims interest disputed for the above, intended transaction he/ she/ they may contact the undersign with document proof substantiating his/ her/ their objections claims details if disputes etc, within (5) days from the date will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

Sd/- K SRINIVAS RAO, C. KAPIL DEV
Advocates,
Off: 4-7-226/109, Sakethnagar,
Vikarabad, Vikarabad. Dist – 501101.
PH: 9246362213; 9603019574.

PUBLIC NOTICE

The General Public is hereby informing that Smt.Peddinti Krishnaveni W/o Peddinti Sudhakar Goud R/o Turmamidi,Bantwaram, Vikarabad Dist. My Client M/s SHRIRAM FINANCE LTD. Tandur Branch. Vikarabad Dist. With a Requesting to advance of loan by mortgaging her Property.

PART-I DESCRIPTION AND LOCATION OF THE PROPERTY.

All that the Open Plot in Sy No.355/2 in, Admeasuring 121.83 sq.yds, Situated at Turmamidi Village, Bantwaram Mandal, Vikarabad Dist. And Bounded; **North:** Open Place of MD. Lateef. **South:**2'-0" Wide Sery & Shops of Krishna Veni Sudhakar Goud. **East:** 2'-0" Sery & House of Yousuf Shareef.**West:** Kohir Road. My client if any person./ institution if having objections, claims interest disputed for the above, intended transaction he/ she/ they may contact the undersign with document proof substantiating his / her / their objections claims details if disputes etc., within (5) days from the date will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

Sd/-K SRINIVAS RAO,
C.KAPIL DEV Advoctes,
Off: 4-7-226/109, Sakethnagar, Vikarabad,
Vikarabad Dist-501101,
PH: 9246362213; 9603019574.

IN THE COURT OF THE HON'BLE IV SENIOR CIVIL JUDGE: C.C.C. AT: HYDERABAD
I.A. No. 129 of 2024
In
O.S. No. 97 of 2024

Between:
Smt. M. Mahalakshmi ...Petitioner/Plaintiff
AND
P. Lakshmipathi & others ...Respondents/Defendants

To,
1. Smt. P. Uma Maheswari, D/o. Late Sri. P. Pandurangan Naidu, Aged about: 50 Years, Occ: Household, R/o. 16-47, Chengumul Village, Pudur Mandal, R.R. District.
2. P. Venkatachala Pathi, S/o. Late Sri. P. Pandurangan Naidu, Aged about: 52 Years, Occ: Army. R/o. 16-47, Chengumul Village, Pudur Mandal, R.R. District.

NOTICE

Please take notice that the above named Petitioner/Plaintiff have filed the above I.A. No. 129 of 2024 in O.S. No. 97/2024, on the file of Hon'ble IV Senior Civil Judge, C.C.C. at Hyderabad, U/s 151 of CPC. R/w Section 94 of CPC,to suspend the operations and executions of orders in I.A. No. 390/2022 in O.S. No. 716/2013, on the file of Hon'ble IV Senior Civil Judge, C.C.C. at Hyderabad, pursuant to the Judgment & Decree, Dt. 30-10-2017, in O.S. No. 716/2013, on the file of Hon'ble IV Senior Civil Judge, C.C.C, against the Sl. No. 1 & 2 and two others, and the same is posted on 18-11-2024. The Sl. No. 1 & 2 of you are required to appear before the above said Hon'ble court either in person or through Advocate on 18-11-2024 at 10.30 A.M. failing which you will be set exparte and the matter will be decided on the material available.

SCHEDULE OF PROPERTY

All that the Property bearing M. No. 9-1-1/C/26, admeasuring 238 Sq. Yrds, Situated at Defense Colony, Langer House, Hyderabad, bounded by: North: 20" Wide Road, South: 20" Wide Road, East: Neighbor's Property, West: Neighbor's Property.

By the Order of the Court
Pawan Kumar Agarwal, Advocate
Counsel for the Petitioner/Plaintiff
Phone: 9246530236

IN THE COURT OF THE HON'BLE IV SENIOR CIVIL JUDGE: C.C.C. AT: HYDERABAD
I.A. No. 128 of 2024
In
O.S. No. 97 of 2024

Between:
Smt. M. Mahalakshmi ...Petitioner/Plaintiff
AND
P. Lakshmipathi & others ...Respondents/Defendants

To,
1.Smt. P. Uma Maheswari, D/o. Late Sri. P. Pandurangan Naidu, Aged about: 50 Years, Occ: Household, R/o. 16-47, Chengumul Village, Pudur Mandal, R.R. District.
2. P. Venkatachala Pathi, S/o. Late Sri. P. Pandurangan Naidu, Aged about: 52 Years, Occ: Army, R/o. 16-47, Chengumul Village, Pudur Mandal, R.R. District.

NOTICE

Please take notice that the above namedPetitioner/Plaintiff have filed the above I.A. No. 128 of 2024 in O.S. No. 97/2024, on the file of Hon'ble IV Senior Civil Judge, C.C.C. at Hyderabad, U/o 39 Rule 1 & 2, R/w Section 151 of CPC, for ad-interim Injunction restraining the Respondents from interfering in the peaceful possession of the Petitioner in Property bearing M. No. 9-1-1/C/26, Situated at Defense Colony, Langer House, Hyderabad,against the Sl. No. 1 & 2 and two others, and the same is posted on 18-11-2024. The Sl. No. 1 & 2 of you are required to appear before the above said Hon'ble court either in person or through Advocate on 18-11-2024 at 10.30 A.M. failing which you will be set exparte and the matter will be decided on the material available.

SCHEDULE OF PROPERTY

All that the Property bearing M. No. 9-1-1/C/26, admeasuring 238 Sq. Yrds, Situated at Defense Colony, Langer House, Hyderabad, bounded by: North: 20" Wide Road, South: 20" Wide Road, East : Neighbor's Property, West: Neighbor's Property.

By the Order of the Court
Pawan Kumar Agarwal, Advocate
Counsel for the Petitioner/Plaintiff
Phone: 9246530236

IN THE COURT OF THE HON'BLE IV SENIOR CIVIL JUDGE: C.C.C. AT: HYDERABAD
O.S. No. 97 of 2024

Between:
Smt. M. Mahalakshmi ...Plaintiff
AND
P. Lakshmipathi & others ...Defendants

To,
1.Smt. P. Uma Maheswari, D/o. Late Sri. P. Pandurangan Naidu, Aged about: 50 Years, Occ: Household, R/o. 16-47, Chengumul Village, Pudur Mandal, R.R. District.
2. P. Venkatachala Pathi, S/o. Late Sri. P. Pandurangan Naidu, Aged about: 52 Years, Occ: Army, R/o. 16-47, Chengumul Village, Pudur Mandal, R.R. District.

NOTICE

Please take notice that the above named Plaintiff have filed the above suit vide O.S. No. 97/2024, on the file of Hon'ble IV Senior Civil Judge, C.C.C. at Hyderabad, for Declaration of title, against the Sl. No. 1 & 2 and two others, and the same is posted on 18-11-2024. The Sl. No. 1 & 2 of you are required to appear before the above said Hon'ble court either in person or through Advocate on 18-11-2024 at 10.30 A.M. failing which you will be set exparte and the matter will be decided on the material available.

SCHEDULE OF PROPERTY

All that the Property bearing M. No. 9-1-1/C/26, admeasuring 238 Sq. Yrds, Situated at Defense Colony, Langer House, Hyderabad, bounded by: North :20" Wide Road, South: 20" Wide Road, East: Neighbor's Property, West : Neighbor's Property.

By the Order of the Court
Pawan Kumar Agarwal, Advocate
Counsel for the Plaintiffs
Phone: 9246530236

సీలింగ్ భూమి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

పరిగి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మిట్టకోడూరులో ప్రభుత్వ సీలింగ్ భూమిని ఆక్రమించుకున్న వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని కోరుతూ సీపీఐ, బీకేఎంయూల ఆధ్వర్యంలో మంగళవారం అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు పరిగి యాదయ్య, రాంచంద్రయ్య ఉన్నారు.

విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలి

ఘట్‌కేసర్/ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): పదో తరగతి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఈవీ నర్సింహారెడ్డి సూచించారు. ఘట్‌కేసర్ పరిధిలోని చౌదరిగూడ ప్రాథమిక పాఠశాల, పోచారం మున్సిపాలిటీ ప్రతాప్ సింగారం జిల్లా పరిషత్ పాఠశాలలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తీర్ణతా శాతాన్ని పెంచాలన్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby informing that Sri. Mangali Shyamaiah, S/o. Mangali Kistaiah, R/o Kukinda, Dharur, Vikarabad Dist. My Client M/s SHRIRAM FINANCE LTD. Vikarabad Branch, Vikarabad Dist. With a Requesting to advance of Loan by mortgaging his Property.

PART- I DESCRIPTION AND LOCATION OF THE PROPERTY.

All that the Open Plot No.3/Part in Sy No.4/Part in.Admeasuring 86.62 sq. yds, Situated at Dharur Village, Dharur Mandal, Vikarabad Dist. And Bounded; North: Plot No.3/Part, South: Plot No.4, East: Open Place of Chaitanya College, West:25'-0" Wide Road. My client if any person. /Institution if having objections claims interest disputed for the above, intended transaction he/ she/ they may contact the undersign with document proof substantiating his/ her/ their objections claims details if disputes etc, within (5) days from the date will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

Sd/- K SRINIVAS RAO, C. KAPIL DEV
Advocates,
Off: 4-7-226/109, Sakethnagar,
Vikarabad, Vikarabad. Dist – 501101.
PH: 9246362213; 9603019574.

PUBLIC NOTICE

The General Public is hereby informing that **Sri. Gandeed Ravi Kumar Goud S/o Gandeed Ananthaiah Goud,** R/o Bomraspet , Bomraspet, Vikarabad Dist. My Client M/s SHRIRAM FINANCE LTD. Vikarabad Branch. Vikarabad Dist. With a Requesting to advance of Loan by mortgaging his Property.

PART- I DESCRIPTION AND LOCATION OF THE PROPERTY.

All that the bearing H.NO:1-7 in Admeasuring 549.99 sq. yds, Situated at Bomraspet Village, Bomraspet Mandal, Vikarabad Dist. And Bounded; **North:** House of Rajak, **South:** Uppari Venkataiah, **East:** Open Place of Mangali Ramchandri, **West:** Tunkimetla Road. My client if any person. /Institution if having objections claims interest disputed for the above, intended transaction he/ she/ they may contact the undersign with document proof substantiating his/ her/ their objections claims details if disputes etc, within (5) days from the date will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

Sd/- K SRINIVAS RAO, C. KAPIL DEV
Advocates,
Off: 4-7-226/109, Sakethnagar,
Vikarabad, Vikarabad. Dist – 501101.
PH: 9246362213; 9603019574.

PUBLIC NOTICE

The General Public is hereby informing that Sri.MD Hasnuddin S/o Baseeruddin R/o Main Veedhi, Nagesamundar, Dharur, Vikarabad Dist. My Client M/s SHRIRAM FINANCE LTD. Vikarabad Branch. Vikarabad Dist. With a Requesting to advance of loan by mortgaging his Property.

PART-I DESCRIPTION AND LOCATION OF THE PROPERTY.

All that the Open Plot No.25/Part in Sy No.134 in, Admeasuring 133.33 sq.yds, Situated at Dhatatreya Colony, Dharur Village, Dharur Mandal, vikarabad Dist. And Bounded; **North:** R & B Road (Vikarabad To Tandur). **South:**33'-0" Wide Road **East:** Plot No. 25/Part.**West:** Open Plot No.25/Part. My client if any person./ institution if having objections, claims interest disputed for the above, intended transaction he/ she/ they may contact the undersign with document proof substantiating his / her / their objections claims details if disputes etc., within (5) days from the date will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

Sd/-K SRINIVAS RAO,
C.KAPIL DEV Advoctes,
Off: 4-7-226/109, Sakethnagar, Vikarabad,
Vikarabad Dist-501101,
PH: 9246362213; 9603019574.

PUBLIC NOTICE

The General Public is hereby informing that **Smt. Neela Bai W/O Srinivas,** R/o Rasoolpur, Tandur, Vikarabad Dist. My Client M/s SHRIRAM FINANCE LTD. Tandur Branch, Vikarabad Dist. With a Requesting to advance of Loan by mortgaging her Property.

PART- I DESCRIPTION AND LOCATION OF THE PROPERTY.

All that the Plot No.1148 in Sy No.39/2/2/1/2 & 39/2/1/1/1 in, Admeasuring 163. sq. yds, Situated at Ward No.2,Ward no.2,Block no.1 Near Hyderabad Road, Tandur Mandal, Vikarabad Dist. And Bounded; **North:** Plot No.1149, **South:** Plot No.1147, **East:** Plot No.1133, **West:** 25'-0" Wide Road. My client if any person. /Institution if having objections claims interest disputed for the above, intended transaction he/ she/ they may contact the undersign with document proof substantiating his/ her/ their objections claims details if disputes etc, within (5) days from the date will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

Sd/- K SRINIVAS RAO, C. KAPIL DEV
Advocates,
Off: 4-7-226/109, Sakethnagar,
Vikarabad, Vikarabad. Dist – 501101.
PH: 9246362213; 9603019574.

పంచాయతీలకు పోటీ

- కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై ఉత్తమ పురస్కారాలు
- 2025 జనవరి 26న ఢిల్లీలో ప్రధానం


కోకట్‌లో వసతులను పరిశీలిస్తున్న గ్రామీణ అభివృద్ధి శాఖ బృందం (ఫైల్)

తాండూరు, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం పథకాలు అమలు సంతృప్తి స్థాయిలో ఉన్న గ్రామ పంచాయతీలకు పురస్కారాలను అందించేందుకు కసరత్తు చేస్తోంది. ప్రతీ జిల్లా నుంచి రెండు గ్రామ పంచాయతీలను ఎంపిక చేయనుంది. నవంబరు 30వ తేదీ నాటికి కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో పోటీతత్వంతో పని చేసి సంతృప్తి స్థాయిలో ఫలితాలు చూపించాలి. ఈమేరకు అక్టోబరు 25వ తేదీన తాండూరు నియోజకవర్గంలోని యాలాల మండలం కోకట్ గ్రామ పంచాయతీని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ రవీందర్ బృందం సందర్శించింది. గ్రామంలోని పంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ కేంద్రం, కేంద్రప్రభుత్వంతో చేపట్టిన పనులను పరిశీలించింది. ఈ మేరకు జిల్లాకు రెండు గ్రామాల చొప్పున ఎంపిక చేసేందుకు కేంద్రప్రభుత్వం నుంచి మార్గదర్శకాలను జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన 10పథకాలను ఆయా గ్రామ పంచాయతీలలో సంతృప్తి స్థాయిని సాధించాయా? లేదా అన్న అంశాలను పరిశీలిస్తున్నారు. ఎంపికైన గ్రామాలకు 2025 జనవరి 26వ తేదీన ఢిల్లీలో నిర్వహించే గణతంత్ర దినోత్సవంలో అవార్డును అందజేయనున్నారు. ఘర్‌ఘర్ జల యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, మిషన్ ఇంద్ర దనుష్, జన ఆరోగ్య యోజన, ఉజ్వల యోజన, ప్రధాన మంత్రి మాతృమదన యోజన, ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన, ప్రధాన మంత్రి మృద యోజన, ప్రధాన మంత్రి పోషన్ యోజన, రైతులకు పశువులు, చేపల పెంపకం దారులకు కిసాన్ క్రిడెట్ కార్డు పథకం వంటి కార్యక్రమాలు సంతృప్తి స్థాయిలో అమలు ప్రాతిపదికతో తీసుకుంటారు. ప్రస్తుతం సర్పంచ్‌ల పదవి కాలం ముగిసినందున గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు కొనసాగుతున్న విషయం తెలిసిందే.

సర్వేకు సిద్ధం

(5వ పేజీ తరువాయి)

కానుంది. ఈ సర్వేలో ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యులకు సంబంధించిన సమగ్ర సమాచారం సేకరించనున్నారు. సర్వేలో 75 ప్రశ్నలు ఉండగా, వాటిలో 56 ప్రధాన అంశాలు, మిగతా 19 అనుబంధ అంశాలు ఉన్నాయి. సర్వేలో భాగంగా కుటుంబ యజమానితో పాటు ఆ కుటుంబంలో ఉండే సభ్యులందరీ వివరాలు సేకరించనున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 4,09,200 గృహ సముదాయాల సర్వేకు అధికారులు సిబ్బందిని ఏర్పాటు చేసి శిక్షణ కూడా పూర్తి చేశారు. ఈ సర్వేలో 2,728 మంది ఎన్యుమరేటర్లు, 279 మంది సూపర్‌వైజర్లు పాల్గొననున్నారు. 150 ఇళ్లకు ఒక బ్లాక్ చొప్పున ఇప్పటికే ఇంటింటికీ స్టిక్కర్లు అతికించారు. వివిధ శాఖలకు చెందిన సిబ్బంది ఎన్యుమరేటర్లుగా వ్యవహరిస్తారు. సర్వే వివరాలను ప్రతి రోజు డీటీపీ ఆపరేటర్లతో ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారు. సర్వేకు ప్రజలందరు సహకరించాలని కలెక్టర్ గౌతమ్ కోరారు.

2027 ఎన్యూమరేషన్ బ్లాకులు

వికారాబాద్ జిల్లాలో 4 మునిసిపాలిటీలు, 20 మండలాలు ఉన్నాయి. జిల్లాలో 2,63,362 కుటుంబాలు ఉండగా, ఈ కుటుంబాలను సర్వే చేసేందుకు 2,027 బ్లాకులుగా విభజించారు. ఇంటింటికీ తిరిగి సర్వే నిర్వహించేందుకు 2024 మంది ఎన్యూమరేటర్లను నియమించగా, వారిలో 2002 మంది శిక్షణా తరగతులకు హాజరయ్యారు. సర్వే ప్రక్రియను పర్యవేక్షించేందుకు 208 మంది సూపర్‌వైజర్లను నియమించగా, 203 మంది శిక్షణా తరగతులకు హాజరయ్యారు. గత పదేళ్లలో జనాభా 15 శాతం వరకు పెరిగి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ఇంటింటికి తిరిగి కుటుంబ సమాచారం సమగ్రంగా సేకరించేందుకు ఇన్యూమరేటర్లను నియమించారు. ఒక్కో ఎన్యూమరేటర్ 140 నుంచి 160 వరకు ఇళ్లను సర్వే చేయాల్సి ఉంటుంది.

మధ్యాహ్నం వరకే ప్రాథమిక పాఠశాల

సమగ్ర సర్వే నిర్వహించేందుకు ప్రాథమిక పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను నియమించారు. ఉదయం వేళలో 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పాఠశాల విధులు నిర్వహించనున్నారు. తర్వాత ఉపాధ్యాయులు తమకు కేటాయించిన బ్లాకుల్లో ఇంటింటికీ తిరిగి సర్వే చేయనున్నారు. వికారాబాద్ జిల్లాలో ఈనెల 6వ తేదీ నుంచి ప్రారంభించే ఇంటింటి సర్వే ఈనెల 18వ తేదీ వరకు 13 రోజుల పాటు కొనసాగనుంది. సర్వే ముగిసిన తరువాత 19 నుంచి 27వ తేదీ వరకు 9 రోజుల పాటు సర్వే ఫారాల్లో నమోదు చేసిన సమాచారాన్ని కంప్యూటీకరణ చేయనున్నారు. ఆ తరువాత 27 నుంచి 30వ తేదీ వరకు నివేదికలు సమర్పించేందుకు గడువు విధించారు.

ఎన్యూమరేటర్ల కొరత?

ఇదిలా ఉంటే, వికారాబాద్, తాండూరు ప్రాంతాల్లో ఎన్యూమరేటర్ల కొరత ఏర్పడినట్లు తెలిసింది. బుధవారం నుంచి ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉండగా, సర్వే నిర్వహణలో కీలకమైన ఎన్యూమరేటర్లను సరిపడా సిద్ధం చేసుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. అవసరమైన ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్ల సంఖ్యకు అదనంగా పది శాతం రిజర్వులో సిద్ధం చేసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినా మండల స్థాయి అధికారులు ఈ విషయంలో ఉదాసీనంగా వ్యవహరించారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అవసరమైన మేరకు ఎన్యూమరేటర్లు లేకపోవడంతో అంగన్‌వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లను సర్దుబాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టినట్లు చెబుతున్నారు.

సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల అంశాలపై సమగ్ర కుటుంబ సర్వేను జాగ్రత్తగా నిర్వహించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు,ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో మాట్లాడారు. సర్వేకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, గ్రామ, వార్డు స్థాయిలో ఇంటింటికీ వెళ్లి సమగ్రమైన సమాచారాన్ని సేకరించాలని పేర్కొన్నారు. ఏవైనా సందేహాలుంటే వెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు. ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఈ సర్వే బుధవారం నుంచి ప్రారంభమవుతుందని, అందుకు మున్సిపల్ కమిషనర్లు, అధికారులు అవసరమైన ఏర్పాట్లు పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో పంచాయతీ, మున్సిపాలిటీ స్థాయిలో హౌస్‌లిస్టింగ్, 57 ప్రశ్నలఫార్మాట్, ఇంటిపై అతికించే స్టిక్కర్ అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సర్వే ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని, ఎటువంటి తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలన్నారు. అలాగే రైతులకు నష్టమవకుండా వానాకాలం ధాన్యం సేకరణ జరగాలని, జిల్లా వ్యాప్తంగా సుమారు లక్షా ఐదు వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించనున్నారన్నారు. జిల్లాలో 126 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో పొరపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో లైట్లు, ఫ్యాన్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా ఆరోగ్య శాఖ అధికారికి ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, డీఆర్‌డీఈ శ్రీనివాస్, సీపీవో అశోక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మంత్రి దృష్టికి మిల్లర్ల సమస్యలు


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తాండూరు, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు విషయంలో సన్నాలు తీసుకోవడానికి మిల్లర్లు ఆసక్తి చూపడంలేన్నందున ఈ సమస్యను పరిష్కరించే విధంగా చొరవ చూపాలని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు వరి కొనుగోళ్లపై రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆ శాఖ అధికారులు మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే ఈ ప్రస్తావన తీసుకొచ్చారు. ముఖ్యంగా వికారాబాద్ జిల్లా మారుమూల ప్రాంతాలలో మిల్లర్లు పెద్దఎత్తున డిపాజిట్లు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. మిల్లర్లకు ఎదురువుతున్న సమస్యలనూ వివరించారు. ప్రస్తుతం వరి కోనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతుల నుంచి ధాన్యం సేకరణ జరుగుతుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

విద్యార్థినికి బంగారు పతకం

తాండూరు, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆదర్శనగర్‌లో గల శ్రీ చైతన్య పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న కిష్టన్ వైష్ణవి గోవాలో జరిగిన విపా గేవిన్ ఇండియా ఓపెన్ చాంపియన్‌షిప్‌లో పూమ్సే విభాగంలో బంగారు పతకాన్ని సాధించింది. వైష్ణవిని తల్లిదండ్రులు శశికళ, శ్రీనివాస్ మాస్టర్ మనోహర్‌తో పాటు పాఠశాలల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం వెంకట్, సురేష్ అభినందించారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

శామీర్‌పేట: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మూడుచింతలపల్లి మండలం కేశవరం గ్రామానికి చెందిన శామీర్‌పేట మండలం మజీద్‌పూర్ పరిధిలోని జైన్ హెరిటేజ్ కేంబ్రిడ్జ్ పాఠశాలకు చెందిన క్రీడాకారిణి మేడోజి స్కందవి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈనెల 7, 8 తేదీల్లో యాదాద్రి జిల్లాలో జరుగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు

సైకిల్‌పై పోలీసుల పెట్రోలింగ్

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ సీఐ పరుశురాం మంగళవారం సాయంత్రం సిబ్బందితో కలిసి సైకిల్‌పై పెట్రోలింగ్ నిర్వహించారు. పలు కాలనీల్లో సైకిల్‌పై వెళ్తూ యువత, మహిళలతో మాట్లాడి చోరీలు, సైబర్ క్రైం, యాంటీ డ్రగ్‌పై అవగాహన కల్పించారు. అపదలో ఉన్నప్పుడు 100కు డయల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నర్సింహా, మహిళాసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తల్లిపేరుపై మొక్క నాటాలి


మొక్కను నాటుతున్న మంజుల రమేష్

వికారాబాద్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): తల్లి పేరుపై ప్రతీ ఒక్కరు ఒక మొక్క నాటాలని వికారాబాద్ మునిసిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం 'ఏక్ పేడ్ మా కే నామ్' అనే నినాదంతో ప్రధాన మంత్రి పిలుపు మేరకు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో 7వ వార్డు మహావీర్ ఆస్పత్రి రోడ్డులో గల మునిసిపల్ పార్కులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చందర్ నాయక్, మోముల రాజ్ కుమార్, కమిషనర్ జాకీర్ అహ్మద్, నాయకులు హసిబ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా యువజన అధికారి ఐజయ్య, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

నేటి నుంచి కులగణన సర్వే

కొడంగల్/నవాబుపేట: ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేను బుధవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో ప్రారంభించనున్నట్లు కమిషనర్ బలరాంనాయక్ తెలిపారు. ఎన్యూమరేటర్లకు నిర్వహించిన శిక్షణలో మాట్లాడుతూ సర్వేకు చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. అదేవిధంగా నవాబుపేట మండలంలోని 32 గ్రామ పంచాయతీల్లో మంగళవారం నుంచి కులగణన సర్వే నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అనురాధ మంగళవారం తెలిపారు.

రాహుల్ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

నవాబుపేట/కీసర: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పర్యటన నేపథ్యంలో హైదరాబాద్‌లో తలపెట్టిన సభకు కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా కీసర నుంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామిడి విజయ్‌రెడ్డి బోయిన్‌పల్లి గాంధీ ఐడీయాలజీ కేంద్రానికి తరలివెళ్లారు.

రోడ్డు సమస్యను పరిష్కరించాలి

మూడుచింతలపల్లి: కేశవరం గ్రామ పరిధిలో ఉన్న కుంటకట్టపై ఉన్న రోడ్డు సమస్యను పరిష్కరించాలని మంగళవారం కేశవరం గ్రామ పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి గౌతమికి రైతులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 100కి పైగా రైతులతో పాటు గీతకార్మికులు తమ పొలాలకు వెళ్లేందుకు కేశవరం కుంటపై నుంచి వెళ్లేవారన్నారు.

మెథడిస్టు జాతర ఏర్పాట్లపై సమీక్ష

ధారూరు: మండలంలోని దోర్నాల్-స్టేషన్ ధారూరు గ్రామాల మధ్య కాగ్నానది పక్కన నిర్వహించే మెథడిస్టు జాతర ఏర్పాట్లపై జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ హన్మంత్ రావు, మండల ప్రత్యేక అధికారి మల్లేశం ఆధ్వర్యంలో జిల్లా పశువైద్యాధికారి సదానందం, తహసీల్దార్ సాజిదా బేగం, సీఐ రఘురాం, అధికారులు మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. జాతరలో క్రైస్తవ భక్తుల సదుపాయాలపై చర్చించారు.

విద్యార్థులకు బ్యాగులు, చెప్పులు పంపిణీ

తాండూరు రూరల్: జినుగుర్తి ప్రాథమిక పాఠశాలలో గ్రీన్‌సోల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం బ్యాగులు, చెప్పులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నాగప్ప, ఫౌండేషన్ జిల్లా కో-ఆర్డినేటర్ ప్రకాష్ గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

దౌల్తాబాద్: పెండింగ్ బిల్లులను ప్రభుత్వం అందించాలని మాజీ సర్పంచ్‌లు నిరసన తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు.

పాడి పరిశ్రమను పెంపొందించాలి

బషీరాబాద్: పశువుల పెంపకందారులు మేలు జాతి పశువులను పెంచి పరిశ్రమను పెంపొందించాలని జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ భీంరెడ్డి అన్నారు. దామర్‌చెడ్‌లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య చికిత్స శిబిరం నిర్వహించి పశువులకు టీకాలు వేశారు.

యువత వ్యసనాలకు బానిస కావొద్దు

కొడంగల్: మండలంలోని అన్నారం గ్రామంలో మంగళవారం తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కళాకారుల ఆధ్వర్యంలో యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దని అవగాహన కల్పించారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

శామీర్‌పేట: శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి బోనం సమర్పించి అన్నదానం చేశారు.

విద్యార్థులకు టాలెంట్ టెస్టు

కొడంగల్: అమ్మనాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొడంగల్‌లోని వివిధ పాఠశాలలకు చెందిన 9, 10వ తరగతి విద్యార్థులకు మంగళవారం స్థానిక జడ్పీహెచ్‌ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో టాలెంట్ టెస్టు నిర్వహించారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

బషీరాబాద్: మండలంలోని మాసన్‌పల్లిలో మంగళవారం బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి జగన్‌ముదిరాజ్ ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.

పాడి పశువులకు గర్భకోశ పరీక్షలు

ధారూరు: నాగసాన్‌పల్లిలో మంగళవారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాడి పశువులకు, ఇతర పశువులకు వైద్య పరీక్షలు చేశారు. ఇందులో భాగంగా పాడి పశువులకు గర్భకోశ పరీక్షలు చేశారు. పశువులకు, దూడలకు నట్టల నివారణ మందులు తాగించి, గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసి సాధారణ చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేత, శ్యాంరావు, యాదయ్య, బాబురావు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

మేడ్చల్ టౌన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఓఆర్ఆర్‌పై తీవ్రగాయాలతో మంగళవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనబడటంతో స్థానికులు మేడ్చల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. గుర్తుతెలియని వాహనం ఢీకొందని, మృతుడి వయసు సుమారు 45-50 మధ్య ఉంటుందని పేర్కొన్నారు. మృతదేహాన్ని గాంధీ మార్చురీలో భద్రపరిచి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.

కల్వర్టు ఢీకొని బీటెక్ విద్యార్థి..

కీసర రూరల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కల్వర్టును ఢీకొని విద్యార్థి మృతి చెందిన సంఘటన మంగళవారం కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వరంగల్ జిల్లా రాయపర్తి మండలంకందూరు గ్రామానికి చెందిన కరుణాకర్‌రెడ్డి శామీర్‌పేటలోని బిట్స్‌పిలానీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. పని నిమిత్తం తన మిత్రుడు శ్రీషిత్‌తో కలిసి కళాశాల నుంచి కీసర వైపునకు బైక్‌పై బయలుదేరారు. ఈక్రమంలో యాద్గార్‌పల్లి గ్రామ సమీపంలో కల్వర్టును ఢీ కొట్టారు. తీవ్ర గాయాలైన కరుణాకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని అసుపత్రికి తరలించారు. స్వల్ప గాయాలైన శ్రీషిత్‌ను చికిత్స నిమిత్తం అస్పత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి..

మూడుచింతలపల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పదస్థితిలో ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రాజస్థాన్‌కు చెందిన ఫారుఖ్(41) అలియాబాద్ పరిధిలోని ఓ వ్యవసాయ భూమిలో ఆరు సంవత్సరాలుగా సూపర్‌వైజర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజువారీ పనిలో భాగంగా గార్డెన్‌లో పనిచేస్తుండగా మధ్యాహ్నం కళ్లు తిరుగుతున్నాయని తనతో పాటు పనిచేస్తున్న జనార్దన్‌కు చెప్పి తనగదికి వెళ్లాడు. సాయంత్రం అయినా ఫారుఖ్ బయటకు రాకపోవడంతో గదిలోకి వెళ్లి చూడగా మంచంపై ఫారుఖ్ వాంతి చేసుకుని అనుమానాస్పద స్థితిలో మృతిచెంది ఉన్నాడు. దీంతో జనార్ధన్ పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఫారుఖ్ పాము కాటుతో కానీ ఇతర ఆరోగ్య సమస్యలతో మృతిచెంది ఉంటాడని భావిస్తున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యుదాఘాతంతో బాలుడికి తీవ్రగాయాలు

కొడంగల్ రూరల్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో ఓ బాలుడికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబసభ్యులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దనంది గామ గ్రామానికి చెందిన బిచ్చం బసప్ప ఇంటిపక్కనే సెల్‌టవర్ ఉంది. టవర్ పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేశారు. అయితే ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయలేకపోవడంతో బిచ్చం బసప్ప కుమారుడు మహేష్ (మూగబాలుడు) మంగళవారం ఆడుకుంటూ ట్రాన్స్‌ఫార్మర్ వైపు వెళ్లాడు. దీంతో ఒక్కసారిగా విద్యుదాఘాతానికి గురై తీవ్రగాయాలపాలయ్యాడు. గమనించిన కుటుంబసభ్యులు, గ్రామస్థులు బాలుడిని కొడంగల్ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించినట్లు పోలీసులు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మహేష్ విద్యుదాఘాతానికి గురయ్యాడని వాపోయాడు. బసప్ప ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జీవీ.సత్యనారాయణ తెలిపారు.

రేషన్‌బియ్యం పట్టివేత

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఓవ్యక్తితో పాటు అతడికి సహకరించిన వ్యక్తిపై ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ పరుశురాం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. యాదాద్రి-భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం, జంగయ్యతండకు చెందిన భూక్యరాజేందర్ రేషన్‌బియ్యాన్ని తక్కువ ధరకు సేకరించి ఎక్కువ ధరకు విక్రయిస్తుంటాడు. ఘట్‌కేసర్‌కు చెందిన సయ్యద్ అబ్దుల్ అజీజ్ మంగళవారం రేషన్‌బియ్యం కొనుగోలు చేయడానికి రాజేందర్‌కు సహకరిస్తూ టాటా ఏస్ వాహనంలో 12క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు దాడిచేశారు. టాటా ఏస్ వాహనంతో పాటు రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రాజేందర్, అబ్దుల్ అజీజ్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మేడిపల్లికలాన్‌లో చోరీ

పూడూరు, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మేడిపల్లికలాన్‌లో చోరీ జరిగింది. ఈ ఘటనకు సంబంధించి చెన్‌గోముల్ ఎస్ఐ మధుసూదనరెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మేడిపల్లికలాన్ గ్రామానికి చెందిన బేగరి శ్రీకాంత్ ఇంట్లో శనివారం రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న 10తులాల వెండి వస్తువులు చోరీకి గురయ్యాయని ఎస్ఐ తెలిపారు. మంగళవారం బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుసూదనరెడ్డి తెలిపారు.

నాలుగు ఇసుక లారీల పట్టివేత

పరిగి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): వే బిల్లులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న నాలుగు లారీలను మంగళవారం పరిగి పోలీసులు పట్టుకున్నారు. అనుమతి లేకుండా పరిగి పట్టణంలో ఇసుకను తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు రంగప్రవేశం నాలుగు ఇసుక లారీలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అయితే మూడు లారీలకు పర్మిట్లు ఉన్నాయని ఎస్ఐ సంతోష్ తెలిపారు. ఒక లారీకి ఎలాంటి అనుమతి లేకపోవడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అభివృద్ధి పనుల నివేదికలు తయారు

బొంరాస్‌పేట్, నవంబరు 5: కాంగ్రెస్ మండల నాయకులు రాజేశ్‌రెడ్డి, నర్సింహులుగౌడ్, రాంచంద్రారెడ్డిల చొరవతో మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు అధికారులు శ్రీకారం చుట్టారు. ఇరిగేషన్ డీఈ కిరణ్‌కుమార్, పంచాయతీ రాజ్ ఏఈ సురేందర్‌రెడ్డి మంగళవారం అభివృద్ధి పనుల కోసం సర్వే నిర్వహించారు. ముదిరాజ్ శ్మశానవాటిక అభివృద్ధి, ప్రహరీ నిర్మాణం, ఇరువైపులా ఉన్న డ్రైనేజీ నిర్మాణం కోసం సర్వే నిర్వహించారు. బొంరాస్‌పేట్ శివారులోని ఎస్సీ కాలనీ నుంచి సబాన్‌చెరువు కట్ట మీదుగా నీటిపారుదల కాల్వల నిర్మాణానికి ఇరిగేషన్ డీఈ కిరణ్‌కుమార్ సర్వే నిర్వహించి నివేదికను తయారు చేశారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలి

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రతాప్‌సింగారంలోని ప్రధాన కూడలి, పార్కులను సుందరీకరణ చేయాలని మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డికి సూచించారు. ఉదయం మున్సిపల్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యేతో కలిసి ప్రతాప్‌సింగారంలో పర్యటించారు. ప్రధాన కూడలిలో అంబేడ్కర్ విగ్రహ పరిసరాలతో పాటు పార్కులను అభివృద్ధి చేయాలన్నారు.

నూతన సొసైటీ ఏర్పాటుకు చొరవ చూపాలి

ధారూరు, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): నాగారంలో నూతన సహకార సంఘం ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని ధారూరు పీఏసీఎస్ చైర్మన్ వై.సత్యనారాయణరెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పాత సహకార సంఘాలను పునరుద్ధరించాలని నిర్ణయించటం శుభపరిణామని అన్నారు. నాగారంలో సహకార పరపతి సంఘాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషిచేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులను కోరారు.